'ట్రాయ్-లెట్'

— ముక్కామల వెంకటేశ్వరరావు

బోట్ హౌస్‌లోని అద్దంలో—
అప్పుడే చీర మార్చుకోబోతూ తొంగిచూసింది గౌరి.
ముద్దమందారలాంటి శరీరాన్ని చూస్తూంటే తనకే సిగ్గువేస్తోంది,
మొగ్గయి పోతోంది.
గులాబి గుత్తులున్న ఎర్రసిల్కుచీర ఎత్తుగావున్న వక్షానికి
హత్తుకుంటూ పదేపదే అద్దంలో చూస్తూంటే—
ఆదేదో మధురంగా మత్తు ఆవరించింది.
కళ్లు మెత్తగా మూసుకున్నాయి.
ఒళ్లు జల్లుమంటోంది.
రకరకాల వూహలు రక్తంలోకలిసి ప్రవహిస్తున్నాయి.
మనసు జ్ఞాపకాలను తెప్పరుంటోంది.
దోరవయసు సిరల్లాంటి ఘడియల్ని కోరికోరి చూపుతోంది.
మూసుకున్న కన్నుల్లో చూపు మసగ్గా విసుగ్గా వుంది.
విరిసిన పువ్వుల్లా తెరచుకొన్న చెవుల్లో సంగీతం గింగురులు పెడుతోంది.

కానరానిహస్తమేదో కనికరంతో తనముంగురులు నిమురుతూ 'నిన్నీ వేషంలో చూడలేను గౌరీ! ఈ చీర కట్టుకో' అంటూ మందారంవంటి తనశరీరానికి అందాన్నిచ్చే ఎర్ర సిల్కుచీర తన చేతిలో పెట్టింది.

తానాచీర కట్టుకొంది.
తన మల్లెపూవంటి చీరె విడిచిపెట్టింది.

పువ్వులాంటి తనవళ్లూ ఒంటిమీద ఎర్ర సిల్కుచీరమీదున్న గులాబీపువ్వులు అయన హత్తుకోవడంలో—ఆ మత్తులో నవ్వి నలిగిపోయాయి.

తనువు పరవశమయింది.
తను వశమయింది.
తనవశమయింది.

ఆ క్షణం మాత్రానికే ఆమె తన శాశ్వతమయింది.
ఆయన మసిలాంటి కళ్ళు ఇంకా కసిగా తనవైపే చూస్తున్నాయి.
తను సునుసిగ్గుతో నుసయిపోతోంది.
ఆయన ఇంకా రసస్ఫూర్తిలోనే—
తను కట్టుకున్న చీర తనకు తెలియకుండానే చేతిలో పట్టుకొని—
"ఏదీ ఒక్కసారి చూసుకో అందం!" అంటూ అద్దం జూపాడు.
అద్దంలో అందం ముద్దుగా........
ముడుచుకుని ముద్దయిపోయింది.
శీలం జాలికి హత్తుకుపోగా—
జాలి శీలాన్ని ఎత్తుకుపోయి మంచంమీద కూలవేసింది.
ఆ కుదుపులో కల చెదిరి........
నున్నని కన్రెప్పలు విప్పుకున్నాయి.
విచ్చుకున్న కన్నుల్లో పచ్చినిజం మిలమిల్లాడుతోంది.
కలకాలం మనగలిగే కలను కరుణించాడు ధర్మారావు.
నిజమే నంటోంది ప్రత్యక్షంగానున్న అద్దం.
సాక్ష్యంగా చేతిలోని చీర........
శీలంగా జారిపోయింది.

తను వూహించని కలలు నిజమయి రుజువయ్యాయని తను నమ్మలేదు. ఆ యెర్ర సిల్కుచీర, ఆ నిలువుటద్దం జతగా గతంలాంటి నిజాన్ని కలగా మార్చి చూపెడితేనేగాని తను నమ్మలేదు.

అందుకే ఆ నిలువుటద్దం తనకంత ముద్దు.
ఆ ఎర్ర సిల్కుచీరంటే తనకంత మోజు.
ఎర్ర.
ఎర్ర చీర,
దోర వయసు.
తనకు చీర ఖరీదే తెలీదు.
శీలంధరేం తెలుస్తుంది గనుక,
తనకు తెలిసిందల్లా ధర్మారావు మారాజనే.
ఛీ: పాడు ఆలోచనలు.
ఆ మారాజు గురించి చెడు ఆలోచిస్తే తనకెంతో రోత.

మా రాజుదెంత జాలిగుండె!

ఆడు సచ్చిపోయిన్రోజు తగలెయ్యటానికే డబ్బులేక దిగులపడి కూర్చుంటే 'గౌరీ! పనికానియ్యండని అడక్కుండానే వంద రూపాయలు చేతిలో పెట్టాడు. అయ్యన్నగాబట్టి ఆదుకున్నాడు. మరొహడైతే పలకరించపోవును. తద్దాచుకోమని 'ఓటిఅవుసు' ఇచ్చాడు. కూటికీ గుడ్డకు ఇబ్బంది పడమాకని నిబ్బరం చెప్పాడు. లేకపోతే తనేమయ్యేది. ఏ అయ్యావడిగేది? అలాంటి మారాజుని పట్టుకొని ఏవింటేవింటో పిచ్చి ఆలోచన్లు. మనసు మందలించింది.

నిజానికి తనకీ రోతనిపించింది.

అప్పుడే నీల్లోసుకొచ్చి అరగంటయిందో లేదో పిచ్చి పిచ్చి ఆలోచనలతో ఒల్లు వేడెక్కి ముచ్చెమటలు పోసి మరీరోతగా........

ఎదురుగుండా లావెండరు డబ్బామీద మొండి మొల్తో పిండిమరలాంటిపిల్ల పగలబడి నవ్వుతోంటే——

చేత్తో అందుకొని మూత్తీసి ముక్కుకద్దుకొంది.
ఐహిక సుఖంవంటి మైకం మరో లోకానికి లాక్కుపోయింది.
తనకది పాతలోకమే.
'ఎక్కడ చచ్చావ్రా?'

ధర్మారావుగారి ఆ ఒక్క కేకతో బండెడు అంట్లు ముందేసుకు తోంతోన్న గౌరి టక్కున ఆగిపోయింది. శ్వాస మాత్రమే ఆగిపోలేదు. కడుక్కున్న చేతుల్తో అడుగు దుక్కూ అడ్డొస్తున్న చీరెకుచ్చెళ్లు ఎగపట్టుకొని ఛెంగుఛెంగున మెట్లెక్కుతోంటే కాళ్ళకున్న మెట్టెలు ఖంగు ఖంగుమని సంగీతం మట్లుగా మారాయి.

మీదన మేడగదిలో పట్టెమంచమ్మీద కూర్చున్న చెట్టంత ఆసామిని చూసే సరికే తనకు ఒళ్లు చెమటలు పోసాయి.

గుండె దడ దడలాడుతోంది.
కాళ్లు గజగజ ఒణికిపోతున్నాయి.
'రైలు వేళయిందే. ఆ బూట్లిలా పట్రా.'
అమ్మయ్య! గుండె బరువు దింపినట్టయింది!
గొప్పోళ్లు కాసింత దానికే కంగారు పడిపోతారేమా అనిపించింది.

ఆయన గావుకేకవిని ఆస్పత్రిలోని తన రంగన్నమాఁవకేకీడు మూడిందో నని హడిలి సచ్చింది.

తనెంతో మోజుపడి చేసుకున్న రంగన్నమాఁవ పది కాలాలపాటు పూల రంగళ్లా తిరక్కుండానే మూలబడిపోయాడు.

రెన్నాళ్లా? మూన్నాళ్లా?

శాన్నాళ్లయింది ఆస్పత్రికెళ్లి. అసలు ఆ నర్సులు వదలబుద్ధిగాక వుంచేసుకున్నారేమో! ఛ! తన మాఁవ అలాంటోడు కాడు. తనలాగానే, ఎంత సక్కనాల సుక్కయినా కన్నెత్తి సూడ్డు. మరా డాకిచేళ్లంజేత్తావుంటారో బోధపడ్డు. యాకపేరుల్లాగా యాసాలూ ఆళ్లూ! తనమాఁవ యిలాగే జేశేవాడా? ఎంత మొరాయించిన కార్నయినా క్షణంలో మరామ్మతుచేసి తుర్రున తోలుకు పోయేవాడు.

అలాంటోడు ఆస్పత్రిలో బబ్బునిపోయాడు మాయదారి జబ్బుతో. ఆడు మందులు కొనుక్కుతింటావుంటాడు. అన్నిరోగం కొరుక్కుతింటావుంది. అయినా తన మనసుకేదో అదో రకం నమ్మకం—తన మడిసి తిరిగొస్తాడనీ— ఎప్పుడోతుర్రుమనొచ్చి హార్మనే మోగిత్తాడనే! ధరమారావుగారి కారు అదే కడపాల.

'ఏమేఁ! ఇంకా కాలా బూట్లు తుడవడం?
అంట్లు తోమినట్టే!
ఎడాపెడా డ్రెష్ చేస్తోంది.
ఎగాదిగా శ్వాస తోస్తోంది.
ఒళ్లంతా చెమట కారులోంది. ముంజుకంపు.

పై నుండి నల్లనికాయం పులుంకుంటోన్న లావెండర్ తవమీద రాలుతోంది మత్తు కంపు.

రెండూకల్సిన గమ్మత్తుకంపు.

ఆ కంపులోనుండి, రొంపిలోనుండి బయటపడేసరికి పూరికెళ్లేతొందర్లో ఆయన బయటబడబోతున్నారు. తనే బయటపడి అడిగింది - ఈ నెలజీతం ముందుగా యిమ్మంది. మాఁవడికి మందులు కొనాలంది.

ఇరవై రూపాయలు చేతిలో పెట్టాడు - ధర్మారావు కాదు - దరమరాజు.

రోగిష్టి మొగుణ్ణి దక్కించుకోవాలని తనీపనిలో చిక్కింది. నెల్రోజులూ, రెండు చేతులూ అరిగ్గీసుకున్న శ్రమఫలంకాదు - మహారాజు దానం!

ఒండుగా చేత్తో పట్టుకొని రెండోచేత్తో ముఖంమీద చెమట పిండుకొంది.

ఒక చేతిలో రూపాయలు.

మరో చేతిలో చెమట.

రెండూ సమానమే. సరికిసరి. అని తనకనిపించదు.

రూపాయిచ్చియ్య ఎంతయినా బరువే.

చెమట తడిసిన చేతితడి వడిగా ఆరిపోతుంది. అందుకే తనకది తేలిక.

చెమటచుక్కరీదసీ— దాని విలువ శానా ఎక్కువనే సంగం ఎంకిటేసు వనోళ్ళతో అంటుంటాడు. దర్మ ప్రెబువులాంటి దరమారావుగారిమీద కారాలు మిరియాలు నూర్తాడు. ఆయన్ని జాలిగుండెరా ఎంకటేసూ అంటే 'జాలిగుండె' అంటాడు. యదవ యాసా బాసాను. ఆయన మంచితనం ఈ యదవలకేం తెలుసుగనక!

పీడ కల.

ఛీ! ఒళ్ళు సుబ్రంగా వుంటేగాని మనసుకు మంచికలలు రావేమో!

ఒళ్ళంతా లావెండర్ బిమ్మకుంది.

కళ్ళంతా కమ్మదనం కమ్ముకొంది.

ఎదురుగా ముదురు రంగు తిలకం పలకరిస్తోంది.

అంది పుచ్చుకొన్న 'బిందీ' మూతరాదే!

అబ్బ ఎంత బెట్టుసరో!

తన్నింతవరకూ కిన్నెత్తిచూడలేదని అలక కాబోలు!

గట్టిగా మూత తిప్పింది.

మూత విప్పింది.

ఓయబ్బో! నేనూ ఒకనాడు నీకంటె బెట్టుగలదాన్నే! అనుకొంది.

ముఖాన సక్కని సుక్కెట్టుకుంది.

మిలమిలా మెరిసిపోతోంది బొట్టు.

ఎర్రని కుర్రబొట్టు.

రక్తం బొట్టులాంటి బొట్టు.

తనబొట్టు జూశేనేమో రక్తంలాంటి ఎర్రని యాపిల్ పళ్ళన్నీ పగలబడి కొవ్వెక్కి నవ్వుతున్నాయి.

ఎఱ్ఱని పండందుకొని కసికొద్దీ కసుక్కున కొరికింది.
పన్ని ధర్మారావిలానే కొరుకుతాడు.
రక్తంవంటి ఎఱ్ఱని యాపిల్‌పండు తింటోంది.
రక్తం పండు తింటోంది.
తను పండు తింటోంది.
తన పండే తింటోంది.

తనే అన్నాడు. తనీపళ్లు తింటే తనపళ్ళకూడ పండిన పండులా పసిమి తేలుతుందని. రక్తం పడుతుందని.

ఆయనకు మొదటినించీ తినేవస్తువంటే ఒల్లమాలిన అభిమానం—శ్రద్ధాను.

ఆ నాటికి ఆనాడు మాత్రం తనమొగుడు చావుబతుకుల్లో అస్పత్రిలో కొట్టుమిట్టాడుతుంటే—

డాక్టర్లు రక్తం కావాలన్నారు.
తన రక్తం తీసికోమంది.
పనికిరాదన్నారు.
ఈ డాక్టర్లకేం జబ్బో!
అందర్లోనూ రక్తం ఒకటేగా!
మరి మొగుడికి పనికిరాని తన రక్తం ఈధర్మారావుగారికెలా పనికొచ్చిందో!

ధర్మాత్ముడు కాబట్టి అంత రాత్రపుడు వెళ్ళినా వేదనలేదు. రంగన్న మావకు రక్తం కొంటానికి యాభైరూపాయలడిగింది. మర్నాడు తనరక్తమమ్మి తీరుస్తానంది.

ఆ మాటకు ఆయన ససేమిరా ఒప్పుకోలేదు. రక్తం కొనే ఆస్పత్రిలో ఆళ్లు చాలా తక్కువ డబ్బు యిస్తారంట.

అకాడికి ఆ రక్తం నాకే ఇవ్వరాదా? అన్నాడు. పిచ్చిమారాజు! పరాచికానికే అన్నాడో! మరెందుకో! తన రక్తం ఆయనేంచేసుకుంటాడో? ఇప్పటికీ తనకు సరిగ్గా అర్థమయిచావదు. ఇదేకాదు. ధర్మారావుగారు పెద్దపెద్ద కామందులిళ్లల్లో విందు కెళ్లొచ్చినప్పుడల్లా అదేంటో? అదోలా అయిపోతారు. కళ్ళతో కొరకొరలాడుతూనే పళ్ళతో సన్నగా చిరునవ్వు నవ్వుతూ వుండేవారు. అదెందుకో? అదీ తనకు తెలీదు.

ఆరోజూ అలాగే వున్నారు. డబ్బడిగితే డ్రాయర్లో వుంది పట్టుకు పొమ్మన్నారు, పక్కమీద పక్కకు దొర్లుతూనే.

ఆత్రంకొద్దీ తను డ్రాయరు తీసింది.
సిత్రం!
నాగుబాము కాటేసినట్లయింది.
తేరుకొని తేరిపారజూస్తే ఎన్నో చిత్రాలు.
అన్నీ దిసమొలలే! ఛీఛీ!
మైకంలో అన్నాడనుకుని 'డ్రాయర్లో డబ్బు లేదు బాబూ!' అంది.
'మరేముంది? నీముఖం ఇలా పట్రా' అన్నాడు.
బిత్తుగ్గా, బెరుగ్గా ఆయన చేతికిచ్చింది.

ఓ దిసమొల బొమ్మని పైకెత్తి "ఇదేవిఁటే? ఇది డబ్బుకాదూ?" అంటూ విరగబడి నవ్వేశాడు,

పిచ్చిమారాజుకు మైకం తగ్గినట్టు లేదు.
లేకపోతే అది డబ్బెలా అవుద్ది!
బిత్తరపడి చస్తూ తను చూస్తోంటే బెబ్బులిలా జబ్బట్టుకొని........
అబ్బ!

బిగ్గరగా అరవాలనిపించింది. అంతలోనే ఆడమనసు అడ్డుపడ్డంది. నిజవేఁ. నలుగురిలో పరువు పోటం తప్ప పోయిన పరువు తిరిగి రాదు గంద. మైకంలో మగాడి దగ్గరకు అంత రాత్రపుడు అప్పుకెళ్లావంటె నలుగురూ తన్నే అంటారు—తాడిచెట్టూ దూడమేతని.

*   *   *   *

యాపిల్ పళ్లు సఫా అయ్యాయి.
నెమరు వేత పూర్తయింది.
దూడమేత!
తాడిచెట్టు తలపు తట్టింది.
మేతమేసిన లేగదూడ అంగలార్చుకుంటూ తీసింది!
తాడిచెట్టే దూడమేతకొచ్చింది!
అవి తాడినెవళ్లూ అన్రు!

కసి

ఈ రాత్రికి మా నాన్నను హత్యచేయాలని నిర్ణయించుకున్నాను. మా గుడిసెలోపడుకొని ఎప్పుడొస్తాడా అని ఎదురుచూస్తున్నాను. రాత్రి పది గంటలు దాటింది.

మా గుడిసెపక్క చింతచెట్టు కొమ్మల్లో గుడ్లగూబ విశృతంగా అరుస్తోంది. పక్క గుడిసెలో ముసలాడు ఖంగు ఖంగు మని దగ్గుతున్నాడు. దూరంగా మరో గుడిసెలో చంటిపిల్ల గుక్కపట్టి యేడుస్తోంది. ఎలక్ట్రిక్ దీపస్తంభం దగ్గర రెండు కుక్కలు పోట్లాడుకుంటూ అదేపనిగా మొరుగుతున్నాయి. దూరంగా మెయిన్‌రోడ్డుమీద కారు హారన్ చప్పుడు, రిక్షా వాళ్ళ చప్పుడు. మొదటి ఆట వదిలినట్టున్నారు. ఎక్కడా గాలి వీచటం లేదు. శరీరమంతా చెమటలు కారుతున్నాయి. నా పక్కనే తమ్ముడు, చెల్లెలు నిద్రపోతున్నారు. అమ్మ ఆసుపత్రిలో ఉంది.

యేమైనా సరే. ఈ రాత్రికి మా నాన్నను హత్యచేసి తీరాలి. అప్పుడే గాని నా కసి చల్లారదు. ఈ కుటుంబం బాగుపడదు.

వస్తాడు ఇంకాస్సేపట్లో వస్తాడు. తప్పతాగి, పడుతూ లేస్తూ, తనలో తానే యేదో గొణుక్కుంటూ వస్తాడు. దొంగలా వస్తాడు, రాగానే కుండలు వెతుకుతాడు తినటానికి యేమన్నా ఉందేమోనని. మేమంతా తిన్నాక నాన్నకోసం ప్రతిరోజు కొంత అన్నం మిగిలించేది అమ్మ. యే అర్ధరాత్రో దొంగలా ఇంట్లో ప్రవేశించి, అది తిని నిద్రపోతాడు నాన్న. ఇవ్వాళ్ల కూడా నాన్న కోసం కొంత అన్నం ఉంచాను. అది తింటాడు. ఛస్తాడు. మా పీడ విరగడై పోతుంది ఇవ్వాళ్ళ నాన్నకోసం ఉంచిన అన్నంలో ఎండ్రిన్ కలిపాను. అతన్ని ఈ రాత్రి పరలోకం పంపించాలని నిర్ణయించుకున్నాక నేను వేసిన పథకం అదే. మాపక్క గుడిసెల వాళ్ళల్లో కొందరు కూరగాయలు పండిస్తారు. వాళ్ళ దగ్గర ఎండ్రిన్ డబ్బాలుంటాయి. మా గుడిసెలో కూడా కూరగాయల చెట్లు వేసాముని, వాటికి పురుగు తగిలిందని అబద్ధమాడి వాళ్ళదగ్గర కొంచెం ఎండ్రిన్ సంపాదించాను. అది నాన్నకోసం ఉంచిన అన్నంలో కలిపాను. పాపం ఆకలితో వస్తాడు. అది తింటాడు, ఛస్తాడు అప్పుడు గాని నా గుండెలు కుదుట పడవు. అప్పుడు గాని నా

నాన్నను చంపాలన్న నిర్ణయం ఎందుకు తీసికున్నానో చెప్పొద్దూ?

మా నాన్న తాగుబోతు.
మా నాన్న పేకాటగాడు.
మా నాన్న సిగ్గు, శరం లేనివాడు.
మా నాన్న మా సంసారాన్ని పూర్తిగా నాశనం చేశాడు.

అంతేకాని మా అమ్మా, నేనూ సంపాదించిన డబ్బంతా దొంగతనంగా ఎత్తుకు పోతాడు.

మమ్మల్నిద్దర్నీ ఆకలితో చంపుతాడు. మా డబ్బు తీసుకుపోతుంటే అడ్డు పడిన అమ్మను, నన్ను చితక బాదుతాడు.

మా నాన్నకు జాలిలేదు. క్రూరుడు. మా నాన్నది రాతిగుండె.
'మా నాన్న ఛస్తేగాని మేము బాగుపడం' అంది అమ్మ ఎన్నోసార్లు.

అమ్మ నాకు చదువు చెప్పించాలనుకుంది. అమ్మ ఐదారుగురి ఇళ్లల్లో పని మనిషిగా కుదిరింది. నెలకు 30 రూపాయల వరకు సంపాదిస్తుంది. కాని అమ్మ డబ్బు తెచ్చిన వెంటనే నాన్న ఆ డబ్బును మటుమాయం చేసేవాడు. అమ్మ ఎంత దాచి పెట్టుకున్నా లాభం లేకపోయింది.

మాది చాలా చిన్నగుడిసె. ఆ గుడిసెలో నాన్నకు తెలియకుండా డబ్బు దాచటం సాధ్యమయ్యేదికాదు.

మా స్వంత ఊళ్లో ఉండగా నేను బడికి వెళ్లేవాడిని. కాని పట్నం వచ్చాక, మా ఇంటి పరిస్థితి చూశాక నేను చదువుకోవటం సాధ్యం కాదనిపించింది. ఏదోలా అమ్మకు సహాయపడాలనుకున్నాను. మా చుట్టుపట్ల గుడిసెల్లో ఉండే ఇద్దరు ముగ్గురు రిక్షా అన్నయ్యల సహాయంతో రిక్షా లాగటం నేర్చుకున్నాను, వాళ్లే నాకోరిక్షా కూడా ఇప్పించారు. పన్నెండు ఏళ్లయినా నిండని నేను రిక్షా లాగటం చూసి అమ్మ బాధపడుతుంది.

మా కుటుంబం ఒకప్పుడు బాగా ఉన్నకుటుంబమేనని అమ్మ చెబుతుంది. మా నాన్న వాళ్ల అమ్మకు ఒక్కడే కొడుకు. పుట్టగానే పొట్టబెట్టుకున్నాడు. తండ్రి

చేసు. వాళ్ళదే [illegible] అంగారాబంగా [illegible]
చిన్ననాటినుండి ఇతడు ఎంతంటే అంత — చేసేవాడు. అది చిన్ననాటినుంచి నాన్నకు తాగుడు అలవాటయ్యింది. ఎవరైనా బంధువులు వచ్చినప్పుడు వాళ్ళకోసం బిల్లు సారాయిలు తేవటం మా యిళ్ళలో ఆచారం. నాటని నాన్న నెమ్మదిగా అలవాటుచేసు కున్నాడు. మొదట్లో ముద్దుకోసం, సరదాకోసం పెద్దవాళ్ళే అవి అతనికి రుచి చూపిం చారు. త్వరలోనే నాన్న దానికి బానిస అయ్యాడు. నాన్నకు చదువుమీద ఎప్పుడూ అభిలాష లేదు. చదువు పేరుతోనే బస్తీకి వెళ్ళాడు. బస్తీ వెళ్ళాక నా ... రాగుతీరాటుండా పేకాటకూడా అలవాటయ్యింది. పేకాట, తాగుడు- 24 గంటలూ యివేనే [illegible] అప్పులు పెంపొందించాయి వాటాయి. కొడుకు బస్తీలో నిజంగానే చదువుకుంటున్నాడని, నాన్నమ్మ తా... కట్టుపెట్టి వేలకువేలు అప్పులుచేసి డబ్బు పంపించింది.

మెట్రిక్యులేషన్ పరీక్ష రెండు మూడుసార్లు తప్పాక నాన్న యింటికొచ్చాడు. అప్పుడే పెళ్ళయ్యింది. ఒక్కడే కొడుకు. బాగా ఉన్నవాళ్ళేననే అభిప్రాయంతో అమ్మను యిచ్చారు. కాని పెళ్ళినాటికే ఆ కుటుంబం పూర్తిగా అప్పుల్లో మునిగిఉన్న సంగతి అమ్మవాళ్ళకు తెలియదు.

నాన్నకు వ్యవసాయం చేయటంగాని, చేయించుకోవటంగాని చేతకాలేదు— అప్పులుచేసి కూర్చొని తినటానికి అలవాటు పడ్డాడు. అమ్మ కాపురానికొచ్చాక ఐదారే ళ్ళలోనే ఆ యిల్లు పూర్తిగా గుల్లయిపోయింది. అప్పుల క్రింద ఎకరం ఎకరంగా ఎగిరిపోయింది. మరో రెండు మూడేళ్ళలో మా వున్న ఐదారువేల ఖరీదుచేసే యిల్లు కూడా అప్పుల క్రింద ఒప్పు అయిపోయింది. మా యిల్లు ఒప్పు అయినరోజే మా నాయ నమ్మ మంచమెక్కింది. ఆ తర్వాత కొద్దిరోజులకే ఆమె చనిపోయింది. ఆమె చని పోవటం నాకు బాగా జ్ఞాపకం.

నా చిన్నప్పుడు చాలాసార్లు అమ్మ నన్ను దగ్గరకు తీసుకొని గుండెలకు హత్తుకుంటూ గంటలకు గంటలు యేడ్చేది. అమ్మ అలా యేడుస్తున్నప్పుడు నేనూ యేడ్చేవాణ్ణి. అంత చిన్నప్పుడుకూడా అమ్మ యేడ్పుకు కారణం ఏమిటో నాకు తెలి సింది. అమ్మ యేడుపుకు కారణం నాన్న అని నా చాలా చిన్న వయస్సులోనే గుర్తిం చాను. ఎందుకో నాన్న దుష్టుడు, క్రూరుడు, నాకు అమ్మకు శత్రువనే అభిప్రాయం నాలో అప్పుడే స్థిరపడింది. అప్పుడే నిర్ణయించుకున్నాను, నాన్నబారి నుండి అమ్మను రక్షించి, అమ్మను సంతోషపరచాలని.

సర్వస్వం కోల్పోయాక, ఆ వూళ్ళో వుండి చేసేదేముంది? పట్నం వెళితే

అదో యిదో పనిచేసుకొని బతకవచ్చని అమ్మకెవరో సలహా యిచ్చారు. మా ఊరి వాళ్ళు యిద్దరు ముగ్గురు పట్నంలో డబ్బున్నవాళ్ళ యిళ్ళల్లో పనిమనుషులుగా కుదిరి కాస్త సుఖంగానే బతుకుతున్నారని తెలిసింది. వాళ్ళ సహాయంతోనే పట్నం చేరాము. వాళ్ళ సహాయంతోనే ఈ గుడిసెకూడా అద్దెకు సంపాదించాము.

మొదట మాతో పట్నం రావటానికి నాన్న వొప్పుకోలేదు. కాని మేము పట్నం చేరిన నాలుగైదు రోజులకే నాన్నకూడా వచ్చి మాతో కలిసాడు. ఈ లోపల అమ్మ ఐదారు యిళ్ళల్లో పనిమనిషిగా కుదిరింది.

నాన్న పట్నంలోకూడాత్వరలోనే కొంతమందిస్నేహితులను సంపాదించాడు. వాళ్ళంతా మా గుడిసె చుట్టుపట్ల వున్న గుడిసెల్లో వుండేవాళ్ళే. అంత పేదవాళ్ళయి నా వాళ్ళకుకూడా తాగుడు, పేకాట అలవాటుండటం నన్ను చాలా ఆశ్చర్యపరచింది.

నాన్న వాళ్ళతో చేరాడు. గుడిసెంతా శోధించి, ఎక్కడ నయాపైసవున్నా ఎత్తుకుపోయేవాడు. ఎక్కడా డబ్బు దొరకనప్పుడు అప్పులుచేసేవాడు. అప్పుల వాళ్ళు వచ్చి అమ్మను అడిగేవాళ్ళు.

అమ్మ నాన్నను నోటికొచ్చినట్లల్లా తిట్టేది: నాన్న అమ్మను కొట్టేవాడు. అడ్డుపడబోతే నన్నుకూడా రెండు బాదేవాడు.

చాలాసార్లు మాకు తిండే ఉండేదికాదు. ఆకలితో తమ్ముడూ, చెల్లాయి యేడ్చి యేడ్చి సొమ్మసిల్లి పడిపోయేవారు. అమ్మ వాళ్ళను గుండెలకు హత్తుకొని గంటలకు గంటలు కుమిలి కుమిలి యేడ్చేది. యే అర్ధరాత్రో, నాటుసారాతాగి ఏవో పిచ్చి పాటలు పాడుకుంటూ నాన్న వచ్చేవాడు. ఆ క్షణంలో నాన్నను చూస్తే నాకు వళ్లు మండిపోయేది. అతన్ని ముక్కలు ముక్కలుగా నరికి పారేయాలన్నంత కసి నన్ను కాల్చివేసేది.

పట్నం వచ్చిన రెండేళ్ల తర్వాత నేను రిక్షా లాగటం మొదలెట్టాను. నేను రిక్షా లాగటం మొదలెట్టినప్పటినుండి మా పరిస్థితి కొంతమేం. మెరుగైంది. రోజుకు రెండురూపాయలవరకు సంపాదించేవాడిని. అయితే ఆ డబ్బు ఎప్పుడూ యింటికి తెచ్చే వాడినికాదు. వెంటనే కొట్టుకెళ్ళి బియ్యం మొదలైన తిండికి కావలసిన వస్తువులు కొను క్కొచ్చే వాడిని.

నేను యింకోపనికూడా చేశాను. మా గుడిసెమధ్య చిన్నగుంట త్రవ్వి

దాంట్లో వో చిన్న డబ్బా పాతిపెట్టాను. ఎప్పుడైనా అమ్మదగ్గరగాని, నా దగ్గరగాని యేమాత్రం డబ్బు మిగిలినా దాంట్లోనేవేసేవాళ్ళం. అక్కడ గుంట ఉన్నట్లు నాన్నకు తెలియకుండా మామూలుగా మీద మట్టి కప్పేసాను.

నాన్నకు ఆ డబ్బు సంగతి తెలియలేదు. డబ్బు కోసం గు సెంతా వెతికే వాడు. నాన్నకు అప్పులిచ్చేవాళ్ళకు, సారాయి దుకాణం వాడికి గట్టిగా చెప్పాము మా నాన్నకు నయాపైసా అప్పు యివ్వవద్దని, యిచ్చినా మేము తీర్చేది లేదని.

ఇది జరిగాక నాన్న కాలుగాలిన పిల్లిలా తిరుగ సాగారు. అమ్మను బతిమాలాడు. యేడ్చాడు. తాగకుండా బతకలేనన్నాడు. "బతకలేకపోతే చావు" అంది అమ్మ.

నా దగ్గరకొచ్చాడు. నన్ను బతిమాలాడు. డబ్బుంటే యివ్వమన్నాడు. తనకు పేకాటలో వస్తుందని, నా డబ్బు నాకు తిరిగి యిచ్చేస్తానని, నన్ను నమ్మించటానికి ప్రయత్నించాడు. "నయాపైసాకూడా యివ్వ"నన్నాను. "నాతోపాటు రిక్షాలాగ"మన్నాను. "నేను ఎంతగొప్ప కుటుంబంలో పుట్టాను. రిక్షాలాగుతానా" అంటూ నన్ను బూతులు తిట్టాడు. అమ్మను కూడా తిట్టాడు. అమ్మను పూర్వంలా కొట్టబోయాడుకి నేను అడ్డుపడ్డాను. "అమ్మ మీద ఒక్క దెబ్బ పడితే నీ బొక్కలు విరుగుతాయని" చెప్పాను. నేను చిన్నవాడిగా ఉన్నప్పుడు అమ్మను కొడ్తూంటే చూస్తూ ఊరుకునేవాడిని కాని యీ మధ్య రిక్షాలాగుతూ కొంత సంపాదిస్తున్న నాటినుండి నాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. అవసరమొస్తే నాన్ననే కొట్టగలనన్న ధైర్యం కల్గింది.

కొన్నిరోజులుగా పేకాట తాగుడు లేకపోవటమువల్ల నాన్నపిచ్చివాడైపోయాడు పదేపదే అమ్మదగ్గరకొచ్చి యేడ్వటం మొదలెట్టాడు. ఉరేసుకొని ఛస్తానన్నాడు. అమ్మ యే సంకోచం లేకుండా 'చావు' అంది. "నువ్వు ఎంత త్వరగా చస్తే నా పిల్లలు అంత త్వరగా బాగుపడతా"రంది. ఈ మాట వినటంతోటే నాన్న బోరున యేడ్చాడు. అమ్మ కూడా యేడ్చింది.

ఈ రోజు నేను రిక్షాతీసికొని సినిమాహాలు వైపు వెళ్ళాను. వెళ్ళేముందు డబ్బాలో కొంత చిల్లర వేశాను. డబ్బాలో నెల రోజులుగా వేస్తున్న చిల్లరంతాకలిసి పది రూపాయలైనా వుంటుందనుకున్నాను. ఒకటిరెండు రోజుల్లో ఆ డబ్బు తీసి అమ్మకొక చీర కొనుక్కురావాలనుకున్నాను. అమ్మకు బొత్తిగా చీరలు లేవు.

చాలా సేపటివరకు ఎవరైనా ఎక్కుతారేమోనని [illegible] ఎదురు చూస్తున్నాను. దూరంగా మా తమ్ముడు నా కోసం పరిగెత్తుకుంటూ రావటం కనిపించింది. ఎదురుగా వెళ్ళాను.

వాడు యెగపోస్తూ, యేడుస్తూ........

"నాన్న అమ్మతల పగలగొట్టాడు" అని చెప్పాడు. నా గుండెలు అదిరాయి. వాడిని రిక్షాలో కూర్చోపెట్టుకొని గుడిసెవైపుగా పోనిస్తూ యేం జరిగిందో చెప్పమన్నాను.

"ఎవరూ లేరు. ఇప్పుడే వస్తానని అమ్మ బజారుకెళ్ళింది. చెల్లాయి నిద్ర పోతోంది. నాన్న వచ్చాడు. ఎప్పటిలా యిల్లంతా వెతికాడు. నువ్వు బియ్యపు డబ్బాలో పైసలు వేసినప్పుడు మట్టి సరిగా కప్పనట్టున్నావు. అందువల్ల నాన్న ఆ చోటు కనుక్కున్నాడు. మట్టి తీసేసి డబ్బా బయటకు తీసాడు. నేను పరుగెత్తుకెళ్ళి నాకు ఎదురుగా వస్తున్న అమ్మతో చెప్పాను. అమ్మా, నేను గుడిసెకు పరుగెత్తాము. డబ్బంతా కండువలో కుమ్మరించుకొని మూటకట్టాడు నాన్న. అమ్మ 'ఆ డబ్బు అక్కడపెట్టు' అని అరిచింది. నాన్న వినలేదు. అమ్మ అడ్డుపడింది. ఆ కండువా లాక్కోవటానికి ప్రయత్నించింది. నాన్న అమ్మను పక్కకు తోసాడు. కిందపడిపోయింది. అయినా లేచి నాన్న కాలు పట్టుకొని వెళ్ళనివ్వలేదు. నాన్న చేతికి అక్కడేఉన్న కర్ర—నువ్వు కుక్కల్ని కొట్టటానికని తెచ్చేదు! ఆ కర్ర దొరికింది. ఆ కర్రతో అమ్మతలమీద రెండు మూడు దెబ్బలు గట్టిగా వేసాడు. అమ్మతల పగిలిపోయింది. అంతా రక్తమే. నాన్న డబ్బు పట్టుకొని ఉడాయించేసాడు."

"వాడు చెప్పటం ముగించి యేడ్వటం మొదలెట్టాడు. అమ్మ చచ్చిపోతుందా అన్నయ్యా" అంటూ వెక్కి వెక్కి యేడ్వసాగాడు. నా కళ్ళల్లో గిర్రున నీళ్ళుతిరిగాయి. అమ్మ చనిపోతుందన్న ఊహ రావటంతో నా గుండెలు భయంతో వణికాయి.

గుడిసె చేరాము. చాలామంది చుట్టుపక్కలవాళ్ళు మా గుడిసెనిండా మూగారు. లోపలికెళ్ళి అమ్మను చూసాను. రక్తపు మడుగులో అమ్మ—అమ్మకు స్పృహలేదు. అమ్మ బతుకుతుందన్న ఆశ నాలోలేదు. "అమ్మా" అంటూ అమ్మమీద పడి యేడ్చాను. చుట్టుపక్కలవాళ్ళు నన్ను ఓదార్చి వెంటనే ఆసుపత్రికి తీసికెళ్ళమని సలహా యిచ్చారు. అమ్మను రిక్షాలో వేసుకొని ఆసుపత్రికే తీసికెళ్ళాను. ఆసుపత్రిలో చేర్పించి, అమ్మ గాయాలకు కట్లు కట్టించాక యింటికొచ్చాను.

అమ్మను అలా రక్తపు మడుగులో చూసినప్పుడే అనుకున్నాను, నాన్నను

ఈ రోజు యమలోకం పంపించి వేయాలని. అతడు ఛస్తేగాని మేము సుఖంగా ఉండలేము. అతడు ఛస్తేగాని ఈ యింటిని పట్టిన శని వదలదు.

పోలీసు హెడ్‌క్వార్టర్స్‌లో పదకొండు గంటలు కొట్టారు.
నాన్న ఏ క్షణంలోనైనా రావచ్చుని ఊపిరి బిగపట్టి ఎదురు చూస్తున్నాను.

చింతచెట్టు కొమ్మల్లో గుడ్లగూబ అలాగే అరుస్తోంది. పక్క గుడిసెలోని ముసలాడు అలాగే ఖంగు ఖంగుమని దగ్గుతున్నాడు. ఎలక్ట్రిక్ స్తంభం దగ్గర పోట్లాడుకుంటున్న కుక్కలు ఎటో పారిపోయాయి. దూరంగా పంటిపిల్ల యింకా యేడుస్తోనే ఉంది.

ఈ రోజు నాన్న రావటం చాలా ఆలస్యం అయ్యింది. రోజూ పదిగంటలకే వచ్చేవాడు. ఈ రోజు చేతినిండా డబ్బుంది. ఇంకా సారా దుకాణంలోనే ఉండి ఉంటాడు.

నాన్నను హత్య చేస్తున్నానన్న బాధ నాలో యేకోశానా లేదు. నేను యేదో తప్పుచేస్తున్నానని కూడా నాకనిపించలేదు. అతడు చావటం మా కుటుంబానికి చాలా అవసరం. అతడు ఛస్తేగాని నేనూ, అమ్మా, తమ్ముడు, చెల్లి ఈ లోకంలో బతుకలేం. అతడి వొక్కడి కోసం మేము నల్గురం ప్రతిరోజూ ఆకలితో చావటం చాలా ఘోరమైన అన్యాయం కాదంటారా?

గుడిసె బయట అడుగుల చప్పుడు. దిగ్గునలేచి కూర్చున్నాను. వచ్చేస్తున్నాడు. ఎందుకో రెండు చేతులతోను కడుపు పట్టుకున్నాడు. సరిగ్గా నడవలేకపోతున్నాడు. వంకర్లు తిరిగి పోతున్నాడు. మామూలు కంటె తాగుడు ఎక్కువై ఉంటుందనుకున్నాను. దగ్గర కొచ్చాడు గుడిసెలో ప్రవేశిస్తూనే రెండుచేతులా కడుపు కొట్టుకుంటూ దభీమని నేలమీద విరుచుకు పడ్డాడు. నేను దగ్గరికెళ్ళి కర్కశంగా అన్నాను.

"దొరగారి కివ్వాళ్ళ తాగుడు బాగా ఎక్కువైనట్లుంది"
కడుపు కొట్టుకుంటూనే

"ఆ! తాగాను........తాగానురా........చావటానికి తాగాను....ఛస్తున్నాను....అయ్యో....అమ్మో" భయంకరంగా కేకలు వేయసాగాడు. ఆ కేకల్లో విపరీతమైన బాధ.

కడుపు కొట్టుకుంటూ నేలమీద అటుయిటూ దొర్లసాగాడు. తల కోసేసిన కోడిలా కొట్టుకోసాగాడు. నాకు భయమేసింది. ఎందుకో నాన్న యే క్షణంలోనైనా చచ్చిపో వచ్చనిపించింది. నాన్న మీద జాలి పెరిగింది.

“యేమైంది నాన్నా....యేమైంది” అన్నాను అతన్ని గట్టిగా పట్టుకుంటూ.

“చచ్చిపోతున్నానురా!....చచ్చిపోతున్నాను....మీ అమ్మ యేది! ఒక్కసారి నా దగ్గరకు తీసుకురావూ! మీ అమ్మకు అన్యాయం చేశానురా! నన్ను క్షమించదు.... కాని ఒక్కసారి నా దగ్గరకు తీసుకురావూ!”.........చాలా దీనంగా అన్నాడు.

అమ్మ యిక్కడెక్కడుంది నాన్నా....నువ్వే కొట్టావుగా....ఆసుపత్రిలో ఉంది”.

“ఔను....కొట్టాను....నేను రాక్షసుణ్ణిరా....మీ పాలిటి యముణ్ణి. కాని పోతున్నాను. మీ పీడ విరగడై పోతుంది! ఇకనైనా హాయిగా ఉండండిరా....”

“ఇంతకూ యేమైంది నాన్నా”.

“మీరు దాచిన డబ్బు తీసికెళ్ళానా....సారా దుకాణంవాడు ఆ డబ్బంతా తీసి కొని నాకు ఒక్కచుక్క కూడా సారా పొయ్యలేదు. ఆ డబ్బంతా పాత బాకీ కింద చెల్లి అన్నాడు. నాకు పిచ్చెక్కింది. వాడితో పోట్లాడాను. వాడి మనుషులతో బాగా తన్నించి చెత్తకుండీలో పారేయించాడు”.

ఇక చెప్పలేక పోయాడు. అతని బాధ యింకా ఎక్కువైంది. దభీదభీమని చేతులతో కడుపు బాదుకోవటం మొదలెట్టాడు——ఉంగలు చుట్టుకుపోయాడు. నోట్లోంచి నురుగులు కక్కసాగాడు. మళ్ళా చెప్పసాగాడు.

“ఎండ్రిన్ తాగానురా....ఎండ్రిన్-ఇక్కడే మన గుడిసెల్లోనే కూరగాయలు పండించే వాళ్ళు లేరూ.........అక్కడే సంపాదించాను....అమ్మో...బాధ...చచ్చిపోతు న్నాను...అమ్మో.. మీ అమ్మను ఒక్కసారి చూపించవూ?....ఔను...లేదుగదూ....కొ ట్టాను...చంపాను...అందుకే ఛస్తున్నాన్రా. నా జీవితంలో చేసిన మంచి పని ఇదొ క్కటే, దౌర్భాగ్యుణ్ణి పోతున్నాను...అమ్మో...”

నాన్న పెద్దగా అరచాడు. “ఎండ్రిన్ తాగాను” అన్నమాట వినగానే నాన్నను చంపింది నేనే అనే భయం నాలో అతి వేగంగా వ్యాపించింది. నా కాళ్లు చేతులు ఆడ

లేదు. నేను హంతకుణ్ణి. నన్ను పోలీసులు పట్టుకు పోతారు. లేచి పారిపోవాలి. కాని నా కాళ్లు భూమిలో కూరుకు పోయాయి. కదల లేక పోతున్నాను. కుప్పలా కూలి పోయాను. నాన్న అలాగే వెర్రిగా అరుస్తున్నాడు. భయంకరంగా మూలుగుతున్నాడు. అటూఇటూ కొట్టుకొంటున్నాడు. నాన్నకేసి చూడలేక పోయాను. నేనే హంతకుణ్ణనే భయం నా గుండెల్ని నులిమి వేసింది.

అకస్మాత్తుగా నాన్న మూల్గటం మానేసాడు. కొట్టుకోవటం మానేసాడు. నాన్న కాళ్లచేతులు చల్లబడ్డాయి. అయిపోయింది నాన్న చచ్చి పోయాడు. "నాన్నా" అంటూ నాన్న శవం మీద పడి కుళ్ళికుళ్ళి యేడ్చాను.